# అపరిశుభ్రత అలుముకున్న

## మండల పరిషత్ కార్యాలయ ఆవరణం

- పరిశుభ్రత పనులు చేయించుకోవడానికి అభ్యంతరం ఏంటి?
- సంబంధం లేని విధంగా వ్యవహరించడంలో అంతరార్థం ఏమిటి?
- వ్యక్తమౌతున్న స్థానికుల అభ్యంతరాలు



వర్ధన్నపేట, డిసెంబర్ 9,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో అపరిశుభ్రత అలుముకుని దర్శనమిస్తోంది. సముద్రం తల భాగంలో ఉండగా చేప నీటి కోసం విలవిలలాడిందన్న చందంగా మండల పరిషత్ కార్యాలయ విధులు తయారయ్యాయి. మండల పరిషత్ కార్యాలయం ఆధీనంలో గ్రామపంచాయతీ వ్యవస్థ కొనసాగుతోంది. అందులో పారిశుద్ధ్య కార్మికులుంటారు. ఇంకా చెప్పాలంటే పక్కనే మున్సిపల్ కార్యాలయం ఉంది. ఆ కార్యాలయానికి చెందిన పరిశుద్ధ కార్మికులతో నైన పరిశుభ్రత పనులు చేయించవచ్చును. మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో అగ్రికల్చర్ కార్యాలయం, మండల విద్యాశాఖ కార్యాలయం, ట్రెజరీ కార్యాలయం, వ్యవసాయ శాఖ ఏడి కార్యాలయం, అగ్నిమాపక కార్యాలయం, ప్రక్కనే మున్సిపల్ కార్యాలయం ఉన్నాయి. అలాంటప్పుడు ఇన్ని కార్యాలయాలు ఒకే చోట ఏర్పడి ఉండగా సంబంధిత అవసరాల నిమిత్తం వర్ధన్నపేట మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు నిరంతరం అ పరిసరాల్లో పర్యటిస్తూ ఉంటారు. అడవిని తలపిస్తున్న విధంగా పిచ్చి మొక్కలు వేపుగా పెరిగి, విషపూరితమైన సర్పాలు, దోమలు, కోతులు వంటి సమస్యలు చోటు చేసుకుంటున్నాయి. ఇలా సమస్యల బారిన ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నప్పుడు ఎవరికీ ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఎదురవకుండా ముందస్తు జాగ్రత్తలు ఎందుకు చేపట్టడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆయా కార్యాలయాలకు సంబంధిత అవసరాల నిమిత్తం వచ్చిపోయే ప్రజలకి ఏదైనా అనివార్య సంఘటనలు ఎదురవకుండా జాగ్రత్త చర్యల్లో భాగంగా పరిశుభ్రత పనులు ఎందుకు చేపట్టడం లేదన్న వాదన ఆ పరిసరాల్లో వ్యక్తం అవుతుంది. ఇలా వ్యతిరేక వాదన వ్యక్తం అవుతున్నప్పుడు కనీసం అపరిశుభ్రత కల్పిస్తున్నప్పటికీ, పక్కనే ఉన్న మున్సిపల్ సిబ్బందితో పరిశుభ్రత పనులు ఎందుకు చేపట్టే లేకపోతున్నారన్న సందర్భం చర్చనీయాంశంగా మారుతుంది. మండల పరిషత్ కార్యాలయం ఎంట్రీ నుంచి చూసినట్లయితే ఆ సమీపంలో ఉన్న ప్రతి కార్యాలయం కళ్లకు కట్టినట్లుగా కనిపించే విధంగా చర్యలు చేపట్టకపోవడం పట్ల వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు వాపోతున్నారు. కళ్ళముందే అపరిశుభ్రత దర్శనమిస్తుంటే తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం పట్ల అధికారుల ఉద్దేశ్యం ఏమిటని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సమయానికి వచ్చామా? బాధ్యతలు నిర్వర్తించి, తిరిగి ఇంటిదారి పట్టామా? అన్న చందంగా అధికారుల వ్యవహారం కనిపిస్తుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపన్యాసం ఇచ్చే అధికారులే, వారు ఉండే పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడు ప్రజలు అధికారుల తీరును ఏమని అభిప్రాయపడాలో తెలియని పరిస్థితి చోటు చేసుకుంది. ప్రభుత్వ కార్యాలయాలు ఎలా ఉంటే మాకేంటి? మా ఉద్యోగం చేసి ఇంటికి తిరిగి వెళ్ళిపోవాల్సిన మాకు పరిశుభ్రత పనులు చేస్తూ సమయం వృధా చేసుకోవాల్సిన అవసరం మాకు ఏంటన్న ధోరణి వల్లే మండల పరిషత్ పరిసర ప్రాంతమంతా ఫారెస్ట్ ప్రాంతంగా కనిపిస్తోందని అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. సామాజిక బాధ్యతలను, పరిసరాల పరిశుభ్రతపై పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న మండల పరిషత్ కార్యాలయంపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించి, పరిశుభ్రత పనులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### పరిశుభ్రత పనులు త్వరగా చేపట్టాలి

వ్యవసాయ శాఖ అధికారుల కోసం వచ్చిన ఓ గ్రామానికి చెందిన బాధితులు ఆ సమీపంలోకి రాగానే కోతుల బెడద కారణంగా ఇబ్బందులు పడ్డారు. అడవిని తలపించేలా ఆ సమీపమంతా పిచ్చి మొక్కలతో తయారైందని ఆ బాధితులు ఆరోపిస్తున్నారు. ఆ సమీపంలో ఉన్న ఎనిమిది కార్యాలయాలకు సంబంధించిన అవసరాల రీత్యా ప్రజలు దాదాపు పదుల సంఖ్యలో వస్తూ ఉంటారు. అలాంటి వారంతా ప్రభుత్వ కార్యాలయాలు చేరుకోవాలంటే భయపడుతూ వచ్చి పోవాల్సిన పరిస్థితి ఎదురవుతుందని చెబుతున్నారు. ఇప్పటికైనా మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలోని అపరిశుభ్రతను త్వరితగతిన తొలగించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరుతున్నారు.

## సర్పంచులు అరెస్టు అప్రజా స్వామికం

### సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు




తల్లాడ డిసెంబర్ 09 (జర్నలిస్ట్ వార్త): సర్పంచులు అరెస్టు అప్రజా స్వామికం మని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు అన్నారు. సోమవారం తల్లాడ స్థానిక మండల కేంద్రంలో ఉన్న సర్పంచుల పెండింగ్ బిల్లుల సమస్యలు పరిష్కరించాలని సర్పంచుల జేఏసీ నిర్ణయం మేరకు తల్లాడ మండల పరిధిలో ఉన్న సర్పంచ్ లు హైదరాబాదు బయలుదేరారు. సర్పంచుల పదవీకాలం ముగిసి 11 నెలలు అయినా గ్రామపంచాయతీ అభివృద్ధికోసం పెట్టిన నిధులను విడుదల చేయాలని పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలను పరిష్కరించకపోగా నిరసనకు పిలుపునిచ్చిన సర్పంచులను అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య అని సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు తెలిపారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు

- కొడుకు చికిత్స కోసం తల్లి ఆవేదన
- వీలైన వారు సహాయం చేయగలరని విజ్ఞప్తి




వర్ధన్నపేట, డిసెంబర్ 9,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన బాజా శేఖర్ అనే వ్యక్తి ఇటీవల ప్రమాదానికి గురైనారు. జీవనం కోసం ఓ షాపులో పని చేస్తుండగా ప్రమాదవశత్తు ఐరన్ షీట్స్ మీద పడి రెండు కాళ్ళు, ఒక చేయి కోల్పోయారు. చికిత్స నిమిత్తం తనని హఠాత్తుగా ఆసుపత్రికి తరలించగా వైద్యుల పుణ్యమాని తక్షణమే చికిత్స అందించారు. ప్రస్తుతానికి బాధితుని తల్లి వద్ద వున్న బంగారం పెట్టి ఒక కాలు, చేయి సర్జరీ చేయించారు. ప్రస్తుతం ఇంకో కాలుకి సర్జరీకి సరిపడ డబ్బులు లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఆర్థికం లేకపోవడం వల్లే వైద్యులు మిగిలిన కాలికి సర్జరీ నిలిపివేశారు. సోమవారం సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మైస సురేష్, స్థానికులు ఆటో నగర్ యూనియన్ సభ్యులు గడ్డం చిన్న ఇద్దరు కలిసి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి, చేయుతనిచ్చారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే దయతలచి ఆర్థిక సహాయం అందించి, సహకరించగలరని బాధితుని తల్లి, బంధువులు విజ్ఞప్తి చేస్తున్నారు. **సహాయం చేయాలనుకునే దాతలు సంప్రదించాల్సిన బ్యాంక్ ఖాతాదారుని పేరు బాజా షేకర్, ఖాతా నవంబర్ 20330597374, ఐఎఫ్ఎస్సి కోడ్ నవంబర్ SBIN0016898, ఫోన్ లేదా గూగుల్ పే నవంబర్ 9177675721** సంప్రదించాలని కోరుతున్నారు.

## తెలంగాణ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్




రాయపర్తి/ డిసెంబర్0 9(జర్నలిస్ట్ వార్త):మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను సోమవారం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య, ఫోరం సమన్వయకర్త రావుల భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మండల స్థాయిలో జి సాయి వర్ధన్ వర్షిత్ రెడ్డి,రామ్ చరణ్,వినయ్ కుమార్ విద్యార్థులు ఎన్నికయ్యారు.అనంతరం మండల స్థాయి లో ఎన్నికైన విద్యార్దులను ప్రశంసించారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులను సృజనాత్మక శక్తిని పెంపొందించుటకు ఇలాంటి టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నామని తదనంతరం జిల్లా రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామిరెడ్డి,నాగార్జున, నరేందర్, రాధా, సుధాకరాచారి, పద్మశ్రీ రమేష్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.మండల స్థాయిలో విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రశంసించారు.

## టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో కోటగిరిహితేష్



తల్లాడ/ డిసెంబర్ 09(జర్నలిస్ట్ వార్త): ఈనెల 5వ తారీఖు నుండి ఎనిమిదో తారీకు వరకు త్రివేండ్రంలో జరిగిన యూ.టి. టీ జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో తల్లాడ బాల భారతి విద్యాలయానికి చెందిన ప్రతిభావంతులైన యువ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు హితేష్ కోటగిరి భారత టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో 3వ ర్యాంక్ సాధించి విశేషమైన ఘనత సాధించాడు. సోమవారం ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ప్రధాన కార్యదర్శి వీఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ హితేష్ సాధించిన ఘనత తమకు,జిల్లాకు ఎంతో గర్వాంగా ఉండన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నామనితెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారుడిని మండల విద్యాశాఖ అధికారి ఎన్. దామోదర ప్రసాద్, విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపల్ తాళ్లూరి రామారావు, ఏ.వో. యాజమనేని శశాంక్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## రాయపర్తి లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



రాయపర్తి/డిసెంబర్0 9(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఆరు దాశబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ ???? వ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రయాణికులకు అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ సహకారంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాం అని అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసిన,దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ సోనియా గాంధీ ఉక్కు సంకల్పంతో ప్రత్యేక తెలంగాణ కలను నెరవేర్చరాని తెలిపారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని అన్నారు.రాబోయే రోజుల్లో మిగతా హామీలన్నీ నెరవేరుతాయని అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి పథంలో ప్రయాణిస్తుందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరం పూర్తి కావడంతో ఓట్లేసి గెలిపించిన ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వల్లపు కుమార్, పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ పిన్ని మహేందర్ రెడ్డి,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అప్రోజ్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్,మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు చెరుకూరి నాగేశ్వరరావు, రాయపర్తి టౌన్ అధ్యక్షుడు మచ్చ రమేష్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బే ట బాబు, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎండి ఉస్మాన్, గారే బిక్షపతి, పాల్వంచ కోటేశ్వర్, లేతకుల యాదవ రెడ్డి, గుగులోత్ యాకుబ్ నాయక్, కంది కట్ల రాజయ్య, ఎల్లారెడ్డి, ఉబ్బని నవీన్, బండి రాజేంద్రప్రసాద్, పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

### - సాతునూరి వెంకటేశ్వర్లు



**నల్లగొండ /డిసెంబర్ 09 (జర్నలిస్ట్ వార్త):** నల్గొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ చిల్లాపురం గ్రామ రామాలయం గుడి చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు ,మాజీ సర్పంచ్ సజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేసి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. (డీలర్) జానపాటి శ్రీను యాదవ్ మాట్లాడుతూ 60 ఏళ్ల ఆకాంక్షలను నాలుగు కోట్ల ప్రజల ఆశలకు ప్రాణం పోసి మా గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ కి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ జానపాటి బిక్షం గ్రామ అధ్యక్షుడు, అనుముల శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు జాజుల నాగయ్య అనుముల సతీష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




పర్వతగిరి/ డిసెంబర్ 09(జర్నలిస్ట్ వార్త):
మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు పర్వతగిరి మండల కేంద్రం లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించమన్నారు.తెలంగాణ కలలను నెరవేర్చిన దేవత సోనియాగాంధీని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు . ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ, వర్గాలకు ఇందిరా గాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో ఈ వర్గాలకు పేద్ద పీఠ వేశారని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు, టౌన్ అధ్యక్షులు కు సం రామచందర్, వారితోపాటు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు,ఆయా అనుబంధ సంఘాల అధ్యక్షులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు,బీసీ సెల్ అధ్యక్షులు,ఎస్సీ సెల్ అధ్యక్షులు,మైనారిటీ నాయకులు,నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులు,కందికట్ల అనిల్, సురేందర్,దేవరాజ్, కొమ్ము మహేశ్వరి, నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు కి శాలువాలతో సత్కరించి శుభకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కష్టపడే కార్యకర్తకు గుర్తుండే విధంగా పనిచేయాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తూరు లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



రాయపర్తి/డిసెంబర్ 09 (జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామంలో ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందికట్ల రాజయ్య, మాందాటి సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

రాయపర్తి/డిసెంబర్0 9(జర్నలిస్ట్ వార్త): మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను నేటి నుంచి మూడు రోజులపాటు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్ నాయక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాల బాలికలు టీములుగా పాల్గొననున్నట్లు తెలిపారు.

## మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్




రాయపర్తి/డిసెంబర్0 9(జర్నలిస్ట్ వార్త):పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనీ కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ లు అసెంబ్లీ ముట్టడి కి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు గారే నర్సయ్య, బోనగిరి ఎల్లయ్య, కుక్కల భాస్కర్, కొదాటి దయాకర్ రావు, భూక్యా భద్రు,చిన్నాల వనజలక్ష్మినారాయణ, చిన్నాల తారశ్రీరాజబాబు లను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేద్దామని ఆస్తులు అమ్మి,అప్పులు చేసి గ్రామాల అభివృద్ధి కోసం పెట్టుబడి పెట్టి పనులు చేస్తే ఇప్పటివరకు మా బిల్లులు మాకు ఇవ్వడంలేదని అన్నారు. ప్రజాస్వామ్యంలో మా బిల్లులు అడిగే అర్హత మాకు లేదా అని,బిల్లుల విషయమై ప్రభుత్వంకు విజ్ఞప్తి చేయడానికి హైదరాబాద్ కు పయనమైతే అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బధించడం ఎంతవరుకు సమంజసం అని అన్నారు.పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ లిరంగు కుమార్ గౌడ్,మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ఉపాధ్యక్షులు లిఎండీ నయీమ్,మండల పార్టీ నాయకులు భాషబోయిన సుధాకర్, ముద్రబోయిన సుధాకర్, గబ్బేట యాకయ్య, చందు నాయక్, రవీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు.



తల్లాడ/డిసెంబర్ 09(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ,ఆధ్వర్యంలో సోమవారం సోనియా గాంధ జన్మదిన వేడుకలు తల్లాడ లోని వాలీబాల్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆశలు నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ , ఏఐసీసీ అధ్యక్షురాలుగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఆమె చేసిన సేవలను నాయకులు కొనియాడారు. పేదల పక్షాన అనేక సంక్షేమ పతకాలు ప్రవేశాపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి,దీవెల కృష్ణయ్య,ఎర్రి కృష్ణ రావు, రాయల రాము, కటికి కిరణ్ కుమార్, దుండేటి వీరారెడ్డి, రామ అప్పారావు, , మారేళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ రాయల్ నరసరావు , ఏమి శెట్టి నాగన్న, వెంకటేశ్వర్లు కర్ల కంటి భూషణంకేతేపల్లి భాస్కరరావుఅభిమానులు, పెద్దలందరూ పాల్గొన్నారు.



## సోనియా గాంధీ జన్మదినవేడుకలు
### స్వెటర్లు పంపిణీ చేసిన ఆడే గజేందర్, గాజుల పోతన్న





బోథ్/ డిసెంబర్ 09 (జర్నలిస్ట్ వార్త): సోనాల మండల కేంద్రం యందు తెలంగాణ ఇచ్చిన తల్లి అమ్మ సోనియమ్మ జన్మదినం సందర్భంగా సోమవారం బోథ్ నియోజకవర్గ ఇన్చార్జివర్యులు ఆడే గజేందర్ గాజుల పోతన్న కేక్ కట్ చేసి100 మంది వృద్ధులకు స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతు సోనియమ్మ తెలంగాణ ప్రధాతాఅని తెలంగాణ ప్రజల కోరిక మేరకు నాడు పార్లమెంటులో బిల్లు పెట్టి తెలంగాణ ప్రజల కోరికను సకారం చేసిందని అదేవిధంగా గాజుల పోతన్న గత కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూన్నారన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు స్వేటర్లు పంపిణీ చేయడం చాలా సంతోషం గా ఉండన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనాల పట్టణ అధ్యక్షులు చెట్లపెల్లి అనిల్ , సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల అరుణ రెడ్డి, సీనియర్ నాయకులు, విజయభాస్కర్ రెడ్డి, కసిరే పోతున్న , రామయ్ రాము, శ్రీధర్, సత్యనారాయణ, రాజేష్, ఇసురు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు ఎవరు ప్రక్షాళన చేస్తారు?




- ఏదో అలా కొనసాగిస్తున్నారు అంతే
- అప్పుడప్పుడు పైపై తనిఖీలు మాత్రమే చేస్తున్నారు
- పరిశీలించిన సంగతి ఎవరికీ తెలిసింది లేదు
- క్రమ క్రమంగా తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య
- 5 సంవత్సరాల్లో 682 మంది విద్యార్థుల సంఖ్య తగ్గింది
- ప్రైవేట్ పాఠశాలల్లో క్రమంగా పెరుగుతున్న విద్యార్థుల
- సంఖ్య ఈ సంవత్సరం ఇంకా లెక్కల్లోకి రాలేదు
- కారణాలు ఏమై ఉంటాయో ఎవరికీ తెలియడం లేదు
- నాణ్యమైన విద్య అందించకపోవడమే కారణమా?
- మౌలిక వసతులు లేకపోవడమే కారణమా?
- పాఠశాలల్లో పరిశుభ్రత పాటించడం లేదనా?
- నాణ్యమైన భోజనం పెట్టడం లేదనే కారణమా?
- అసలు కారణాలు ఏమై వుంటాయి?

వర్ధన్నపేట, డిసెంబర్ 9,(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ పాఠశాలల్లో క్రమ క్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తుంది. అదే ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రం క్రమంగా పెరుగుతూ పోతుంది. ఈ పరిస్థితుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం పట్ల అసలు విషయం ఏంటన్న సందర్భంపై ఎవరు ప్రక్షాళన చేస్తారన్న విషయం ప్రశ్నార్థకమైంది. వర్ధన్నపేట మండల పరిధిలోని మొత్తం ప్రభుత్వ పాఠశాలలు 38 ఉన్నాయి. అందులో గత 5 సంవత్సరాల క్రితం 2700 మంది విద్యార్థులు చదువుకున్నారు. ఇప్పుడు అదే 38 పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చూసినట్లయితే 2018 మంది మాత్రమే ఉన్నారు. అప్పటికీ ఇప్పటికీ పోల్చుకుంటే దాదాపుగా 682 మంది విద్యార్థుల సంఖ్య తగ్గిందని విద్యాశాఖ ఆధారితమైంది. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు 38 ఉంటే, ప్రైవేట్ పాఠశాలలు కేవలం 6 మాత్రమే ఉన్నాయి. అందులో ఉండే విద్యార్థుల సంఖ్య గమనించినట్లయితే ఆశ్చర్య పోవాల్సిందే. గత 5 సంవత్సరాల క్రితం ఇదే ప్రైవేట్ పాఠశాలల్లో 2, 476 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇంకా ఇప్పటివరకు విద్యార్థుల సంఖ్య ఎంతగా పెరిగిపోయిందో, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల సంఖ్య ఇంకా లెక్కల్లోకి రాలేదు. ప్రైవేట్ పాఠశాలలతో పోల్చుకుంటే 450 మంది విద్యార్థుల సంఖ్య తగ్గిందనే చెప్పాలి. ఇది ఎవరి నిర్లక్ష్యానికి నిదర్శనమో తెలియాల్సి వుంది. ప్రతి నెల సమయానికి వేతనాలు పొందుతున్నప్పుడు మాకు చిన్న తిప్పలు ఏంటి? విద్యార్థుల సంఖ్య తగ్గిపోతే మాకు వచ్చే నష్టం ఏంటి? అన్న చందంగా పరిస్థితుల ప్రభావం పై కాస్త కూడా దృష్టి సారించకుండా ఉపాధ్యాయులు, విద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్య ధోరణి వల్లే ఇలాంటి పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయని మండల పరిధిలో చర్చి జరుగుతోంది. గతంలో ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యచరణ కింద ప్రభుత్వ పాఠశాలలు బాగు చేస్తున్నామని కథలు చెప్పినారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మ ఆదర్శ పాఠశాలలు అనే కార్యచరణను అమల్లోకి తీసుకువచ్చి, అభివృద్ధి చేస్తున్నామని వీరూ ప్రచారం చేస్తున్నారు. ఇదంతా ప్రజలను నమ్మబలికించే విధంగా చేసే ప్రయత్నాలు తప్ప ఎక్కడ బడులు బాగుపడ్డాయి అన్న వాదన చర్చగా మారింది. వివిధ రకాలుగా ప్రభుత్వాలు పాఠశాలలను బాగు చేసినప్పుడు విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది తప్ప ఎక్కడైనా తగ్గుతుందా? ఇప్పుడు ప్రస్తుతం ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా వివిధ రకాల కార్యచరణ కొనసాగిస్తూ పాఠశాలల్లో ఆట పోటీల నిర్వహణ కొనసాగిస్తున్నారు. పాఠశాలల్లో ఉన్న లోటు పట్లపై దృష్టి పెట్టడం సాధ్యం కాదు కానీ.. ఇలాంటి కార్యక్రమాల పేరుతో అటు ప్రజల్ని ఇటు విద్యార్థులు తల్లిదండ్రులని దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు తప్ప మరో ప్రయోజనమే కనిపించడం లేదని స్థానికులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

### విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి అసలు కారణాలేంటి?

ప్రభుత్వ పాఠశాలలు బాగు చేస్తున్నామని గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత ప్రభుత్వం వరకు ప్రచారం చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదే తరహాలో ప్రచారం చేస్తోంది. మరి విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గింది అన్న విషయంపై ఎందుకు ఆలోచించడం లేదన్న విషయం ప్రశ్నార్థకమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బోధించే ఉపాధ్యాయులు అనుభవజ్ఞులు అంటారు కదా! మరి అలాటప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం లేకపోవడానికి కారణమేంటి? పాఠశాలల్లో ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత లోపించి, అపరిశుభ్రత దర్శనమిస్తుంది. విద్యార్థులకు కావలసిన సదుపాయాలు లేకపోవడం మరో కారణమైంది. మధ్యాహ్న భోజనం నాణ్యత లేకుండా పెడుతున్నారని ప్రతి విద్యార్థి సగం పొంటే పస్తులు ఉండే పరిస్థితి చోటు చేసుకుంది. ఇలా రకరకాల పరిస్థితుల ప్రభావం ప్రభుత్వ పాఠశాలలపై చూపెడుతోంది. మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు ఇప్పటికీ విఫలమయ్యాయి. అధికారులు అప్పుడప్పుడు పాఠశాలల్లో పైపైన తనిఖీలు చేసి, తిరిగి వెళ్లపోవడం ఆనవాయితీగా మారింది. వచ్చిన అధికారులు తనిఖీ చేసిన సందర్భాలేంటి? వారు గుర్తించిన సమస్యలేంటి అన్న విషయం ఎవరికీ తెలియదు. ఈ తనిఖీలు సైతం కేవలం విద్యార్థులు వారి తల్లిదండ్రులను దారి మళ్లించేందుకు చేసే ప్రయత్నాలు తప్ప సమస్యలు గుర్తించలేనప్పుడు తనిఖీలు ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎవరో తెలుసా? కేవలం పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. కొంచెం ఆర్థిక మొన్న ఏ కుటుంబంలో పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం లేదు. అందువల్లే ప్రైవేటు పాఠశాలల్లో ఇప్పటివరకు విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరిగిపోతూ ఉంటే, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అయినప్పటికీ స్థానికుల అభిప్రాయం ప్రకారం ఇవే కారణాలుగా మిగిలిపోయాయి లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా తెలియాల్సి వుంది.

